



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త





# రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ హెూదా

విశాఖపట్నం, మార్చ్ 22 ప్రభాతవార్త

రుషి కొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరించారు. ఈ ఏడాది మార్చి 2న తాత్కాలికంగా రద్దు చేసిన ఈ సర్టిఫికేషన్ ప్రభుత్వ చొరవతో తిరిగి హెూదా సాధించింది. ఈ మేరకు విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్రిర ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలి

## ప్రమాదాలపై తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తూ అందరినీ అప్రమత్తం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, మార్చి 22, ప్రభాతవార్త



పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులను, ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్కడ పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పటించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో శనివారం ఉదయం వివిధ విభాగాల అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కూడిన జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్‌గా గుర్తించి తగిన చర్యలు 8వ పేజీలో

# విశాఖ అభివృద్ధి కోసమే అవిశ్వాస తీర్మానం


8లో

కార్పోరేటర్లు, ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు..

చైర్‌పర్సన్ వైసీపీ ఆదేశాల మేరకే పనిచేస్తున్నారు

# ఘనంగా గీతం వైద్య పట్టభద్రుల దినోత్సవం

## 305 మందికి వైద్య డిగ్రీల ప్రదానం




విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) మరియు గీతం దంత వైద్య కళాశాల నుంచి వైద్య విద్యను పూర్తి చేసుకున్న 305 మంది విద్యార్థులకు పట్టభద్రుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మొత్తం 132 మంది విద్యార్ధులుకు ఎమ్‌బిబిఎస్ డిగ్రీలను, 122 మంది విద్యార్థులకు బిడిఎస్ డిగ్రీలను 51 మంది విద్యార్ధులు ఎమ్‌డి డిగ్రీలను అందుకున్నారు. కార్యక్రమానికి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి (ఐసిఎమ్‌ఆర్) మాజీ డైరక్టర్ జనరల్ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. భారతీయ వైద్య నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని అలాగే దేశంలో తయారైన 60 శాతం ఔషధాలు, టీకాలు 100 కు పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. భారతీయ వైద్య రంగానికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ఇతర దేశాల నుంచి



వైద్యం నిమిత్తం భారత దేశానికి వచ్చే పర్యాటకులతో మెడికల్ టూరిజం సహితం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కృత్రిమ మేధ వంటి అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఎన్ని వచ్చినప్పటికి వైద్యుల చేతి స్పర్శ, రోగికి నమ్మకం కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ కనబరచడం 8వ పేజీలో

# కొత్త నైపుణ్యాలను యువత అలవర్చుకోవాలి

బోయింగ్ అండ్ లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ స్కిల్ అప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్ -127 మందితో ప్రారంభం అయిన ఏరో స్పేస్ ట్రైనింగ్ కార్యక్రమం


8లో

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర అందరూ భాగస్వామ్యం కావాలి

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్


8లో

# నేడు క్రికెట్ ఫైనల్ మ్యాచ్!



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో పది రోజులుగా 48 జట్లు పోటాపోటీగా పోటీపడ్డాయి. పాయకరావుపేక నియోజకవర్గం ప్రతీ గ్రామం నుండి సుమారు 750 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. శనివారం సెమీ ఫైనల్ లో యస్. రాయవరం యంగ్ స్టార్స్ వర్సస్ రాజయ్యపేట నూతతాత టీమ్, పాయకరావుపేట క్రికెట్ లవర్స్ వర్సస్ కోటఉరట్ల జట్లు మధ్య హెూరాహెూరిగా మ్యాచ్‌లు జరిగాయి. పాయకరావుపేట క్రికెట్ లవర్స్, రాజయ్యపేట నూకతాత జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హెటిరో క్రీడా మైదానంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది.రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఫైనల్ మ్యాచ్ వీక్షించనున్నారు.ఫైనల్ కు చేరుకున్న జట్లుకు నేతలు అభినందనలు తెలియజేసారు.

# మాస్టర్ ప్లాన్‌లో రహదారుల అలైన్మెంట్ మార్పు చేయాలి


8లో

## తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్‌లో

# పి.చైత్రదీపిక ప్రతిభా ప్రదర్శనకు సిద్ధం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త




తైవాన్‌లో మార్చి 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్న తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటిషన్స్ లో నర్సీపట్నంకు చెందిన పి. చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ పోటీలలో పలు విభాగాల్లో పాల్గొనబోతున్న చైత్రదీపిక తన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠనూ, కీర్తినీ సంపాదించేందుకు సిద్ధమవుతోంది. గతంలో 59వ, 60వ, 61వ, 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు 44 పతకాలను కైవసం చేసుకుంది. ఆమె సాధించిన విజయాలు క్రీడా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. 23లో చైనాలో 8వ పేజీలో

# నామినేటెడ్ పోస్టుల భర్తీకి మూడో జాబితా రెడీ

దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి

-సిద్ధమౌతున్న 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా

8లో

# నిరంతరం కష్టపడితే లక్ష్యాలను సాధించవచ్చు

## అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి





8లో

## ఎమ్మెల్యేలతో కలిసి లోకేష్‌ను కలిసిన దొడ్డి



అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఎలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, పశ్చిమ శాసనసభ్యులు పెదకం శెట్టి గణ బాబు తో కలిపి రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు

## రేబాకలో కాల భైరవునికి ప్రత్యేక పూజలు



నక్కపల్లి,మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని రేబాక గుడుపమ్మ క్షేత్రంలో వున్న కాల భైరవుడి మందిరం వద్ద శనివారం అష్టమి తిథి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కాలభైరవుడికి ముందుగా జలాభిషే కం చేశారు. అనంతరం పుష్పాలంకరణ, కాలభైర వాష్టకం, అష్టోత్తర పూజలు చేసి బెల్లం గారెలను నివేదన చేశారు. స్వామివారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనేకమంది భక్తులు కాలభైరవుడిని దర్శించుకున్నారు. మార్గశిర మాసంలో వచ్చే కాలభైరవాష్టమి నాడు ఈ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ధర్మకర్త శ్రీహరి రాజు చెప్పారు.

## గూడుపమ్మను దర్శించుకున్న ప్రదీప్ శర్మ



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి శక్తి పీఠాన్ని శనివారం కాకినాడ జిల్లాకు చెందిన ప్రముఖ వేద పండితులు, గురు స్వామి ప్రదీప్ శర్మ దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ప్రదీప్ శర్మకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో వున్న అమ్మవారు, అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులను ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఖడ్గమాలా స్తోత్రం, దుర్గా సూక్తంతో పూజలు చేశారు. అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రంతో ప్రదీప్ శర్మ దంపతులను శ్రీహరి రాజు, సాదిరెడ్డి చిన్న చిన వెంకన్న సత్కరించారు.

## విద్యార్థులకు గణితం టాలెంట్ టెస్ట్: హెచ్.ఎం.చోడిశెట్టి



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

రాజ్ కమల్ ఫౌండేషన్ అండ్ వింగ్స్ వారి ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్‌లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు శనివారం ఉదయం గణితం టాలెంట్ టెస్టు నిర్వహించినట్లు హెచ్.ఎమ్.చోడిశెట్టి సత్యనారాయణ తెలిపారు. వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎమ్. ఆనంద్, కార్యదర్శి జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్ష లో 30 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తిని, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ టెస్టులను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 30న విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. దీనితో పాటు తమ సంస్థ తరపున పలు పాఠశాలల విద్యార్థులకు వైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. గతంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కొరకు నిర్వహించిన పరీక్ష ల్లో తమ సంస్థతరపున ఉచితంగా అందరికీ మెటీరియల్ కూడా పంపిణీచేసినట్లు వారు తెలిపారు. నక్కపల్లి, రాయవరం,యలమంచిలి మండలాల్లో ఇప్పటికే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పి.రమేష్ ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్. కుమారి, ఎస్.ఫాల్గుణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలి: డివైఈవో పెన్నాడ అప్పారావు



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

కొద్ది రోజుల్లో జరగనున్న అన్ని తరగతుల పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేలా ఉపాధ్యాయులు అందరూ కృషిచేయాలని ఉపవిద్యా శాఖాధికారి పెన్నాడ అప్పారావు అన్నారు. శనివారం మండలంలో పెదబోదుగల్లం, నక్కపల్లి హైస్కూల్ లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కేవలం పదవతరగతిపైనే కాకుండా అన్నితరగతులలో విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రధాన దృష్టి సారించాలన్నారు. త్వరలో నిర్వహించనున్న తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. గణితం, సైన్స్ సబ్జెక్టుల పై ఎనిమిదవ తరగతి విద్యార్థుల ను అనేక ప్రశ్నలు వేసి సంతృప్తి వ్యక్తం చేశారు. భాషలులో పఠనలేఖనా దులపై శిక్షణ ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం రికార్డులతోపాటు పాఠశాలలో హెచ్.ఎమ్. చోడిశెట్టి సత్యనారాయణ ను అడిగి రికార్డులను పరిశీలించారు. ఏయే తరగతులలో వెనుకబడిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారో వారిపట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, ఉపాధ్యాయులు ఎన్.వి ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై దాడులు చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

### కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ సంఘులు డిమాండ్



సబ్బవరం, మార్చి 22, ప్రభాతవార్త

సబ్బవరం మండలం మేజర్ పంచాయతీ సబ్బవరంలో గల సర్వే నంబరు 271లో గల ప్రభుత్వ భూమి నీ కొందరు వ్యక్తులు దురాక్రమణ చేసి గోడ నిర్మించినట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఆర్ఐ వీరయ్య, వీఆర్వో నూక రత్నం, వినోదుతో పాటు వీఆర్ఏ ముతపాక అప్పారావు జెసిబితో ఆక్రమణ తొలగిస్తుండగా, విషయం తెలుసుకున్న కొందరు వ్యక్తులు కలిసి రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసి జెసిబి ని రాళ్లతో కొట్టి అద్దాలు పగలగొట్టి పరుస పదజాలాన్ని ఉపయోగిస్తూ రెవెన్యూ సిబ్బందిపై విరుచుకుపడ్డారన్నారు. అంతేగాక ముదపాక అప్పారావును కులం పేరుతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసి జెసిపి ని ధ్వంసం చేయటమే కాకా ముదపాక అప్పారావును కులం పేరుతో దూషించిన వారిపై తగిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ పి చిన్ని కృష్ణకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఇదిలా ఉండగా ఎస్సీ కులానికి చెందిన ముదపాక అప్పారావుపై కులం పేరుతో దూషించిన వ్యక్తుల వైనాన్ని ఎమ్మార్పీఎస్ సంఘ నాయకుడు స్మార్ట్ కుమార్‌తోపాటు ఎస్సీకుల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని రెండో రోజు ఎంపిక చేసిన గ్రామ సచివాలయుల పరిధిలో ప్రజల యొక్క ఆర్థిక గణాంక వివరాలకు సంబంధించిన గ్రామసభలు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరివేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను ఆయన పరిశీలించారు ప్రతి ఇంటికి అభివృద్ధి -ప్రతి జీవితానికి ప్రగతి అనే గోడపత్రికను విడుదల చేశారు. ఈ ఆర్థిక గణాంక పి ఫోర్ సర్వే ప్రాముఖ్యతను ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు వివరాలు తెలియజేశారు. ఈ గ్రామ సభల్లో పూర్తిస్థాయి



వివరాలను సభకు హాజరైన ప్రజలకు ఎండిఓ ఎందుకూరి సీతారామ రాజు క్రియార్ కోడ్‌కు సంబంధించి వివరించడం తోపాటు అవగాహన కల్పించారు. అనంతరం దోసలపాడు చీడికా గ్రామాల్లో వారికి సంబంధించిన పలు ప్రభుత్వ పరమైన విషయాలను తెలియజేశారు. ఎండీఓ దెందుకూరు సీతారామ రాజు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఫారం పాండ్ పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో తెలిపారు. ఈ సర్వేకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన చివరి రోజు గ్రామసభలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని ముకుంద రాజుపేట, జి. జగన్నాధపురం, రమణయ్యపేట, దేవవరం గ్రామాలతో పాటు పలు సచివాలయాల్లో ఈ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో సర్పంచులు ఎంపిటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు జరుగు తున్న నేపథ్యంలో శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున తీర్థం సాగింది.

## డి- ఫారం భూములలో అక్రమంగా రోడ్లు వేయడం దారుణం : నిర్వాసితులు



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం, డిఎల్ పురం గ్రామంలో సర్వే నెంబర్ 193, 194, 195, 196, 197,198, 199 లలో పరిహారం చెల్లించకుండా అక్రమంగా రోడ్లు వేయడం దారుణమని జరుగుతున్న పనులను తక్షణమే నిలుపుదల చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. 14 పేద దళిత, వెనుకబడిన తరగతుల కుటుం బాలకు 1967లో ఆనాటి ప్రభుత్వం 64 ఎకరాలు డి-ఫారం పట్టా భూములు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఆ భూములను ప్రభుత్వం ఏపీ ఐఐసీ వారి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాట్లులో భాగంగా సేకరించారని అయినప్పటికీ పరిహార విషయంలో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఈ విధంగా పాల్పడం అన్యాయం అన్నారు. అందులో భాగంగా గత రెండు రోజులుగా సాగుదారులకు, గ్రామ సర్పంచ్, పెద్దలకు తెలియజేయకుండా ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారులు అన్యాయంగా ఆభూములలో రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న సాగుదారులు శనివారం గ్రామ సర్పంచ్ కిల్లాడ కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు ఆధ్వర్యం లో ఆ భూముల్లో చేస్తున్న రోడ్డు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ సన్ని బాబు, ఏపీఐఐసీ సూపర్వైజర్ రవికుమార్ ,రోడ్ కాంట్రాక్టర్ లు అక్కడికి వచ్చి బాధితులతో మాట్లాడడం చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లా డుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీవో, నక్కపల్లి తాసిల్దారు రైతులకు చెందిన జిరాయితీ, డి-ఫారం, సాగు భూములకు నష్టపరహారం పూర్తి స్థాయిలో చెల్లించిన భూములలో మాత్రమే పనులు చేపడతామని నష్టపరిహారం చెల్లించని భూములలో పనులు చేపట్టమని అనేక పర్యాయాలు చెప్పి ఉన్నారని అయినా ఇక్కడ ఈ భూములకు ఏ విధమైన నష్టపరహారం చెల్లించకుండా 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు తీర్పును పట్టించుకోకుండా పేదలకు పరిహారం చెల్లించకుండా అన్యాయం చేస్తూ రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా సరే జరుగుతున్న పనులు నిలుపుదల చేసి డి-ఫారం సాగుదారులకు పూర్తిస్థాయి లో నష్ట పరిహారం చెల్లించాలని, ప్యాకేజీ చెల్లించాలని కోరారు, అధికారులకు అనేక పర్యాయాలు దరఖాస్తులు ద్వారా విన్నవించుకున్న కనీసం అయినటువంటి స్పందన లేకుండా ఏ సమస్య పరిష్కారం చేయకుండా ఇక్కడ పనులు చేపట్టడమే ముఖ్యం అన్నట్టుగా పోలీసులను అడ్డం పెట్టుకుని ఇక్కడ అధికారులు చేస్తున్నారని ,ఇక్కడ భూములు కోల్పోతున్న రైతులు, కూలీలు ,మత్స్యకారులను ఇతర పేదలను ఆదుకోవడానికి అధికారులు ముందుకు రాకపోవడం చాలా దారుణమని అన్నారు .ఇక్కడ పరిశ్రమలు అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమల కోసం భూములు, గ్రామాలు, జీవితాలు, ఉపాధి త్యాగం చేస్తున్నటువంటి ఈ గ్రామాల ప్రజల యొక్క సమస్యల పరిష్కారం, వాళ్ల అభివృద్ధి ,వాళ్ల సంక్షేమం, వాళ్ళకి చట్టప్రకారం ఇవ్వవలసినటువంటి ,ప్యాకేజీలు ఇవి కూడా ముఖ్యమైనవి కానీ అధికారులు ఎవరూ కూడా ఆదిశగా ఆలోచన చేయకుండా నిర్వాసితులను నిలువునా మంచుతున్నారని ,నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ఉన్న అధికారులు దృష్టికి తీసుకెళ్తామని వారు స్పందించి పరిష్కరించిన పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని, పోలీసులు ఎంత నిర్బంధ ప్రయోగించిన ఎన్నో కేసులు పెట్టిన నిర్వాసితులు తరుపున పోరాడుతామని, వారు కి అండగా ఉంటామని తెలిపారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర శిక్షణా తరగతులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



ఎలమంచిలి, మార్చి 22, ప్రభాతవార్త:

నియోజకవర్గం రాంబిల్లి మండలం లారెన్స్ కంపెనీలో ట్రైనింగ్ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా అచ్యుతాపురం మునగపాక సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలిద్దాం అందరూ సహకరించాలని అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి పరిసరాలలో పరిశుభ్రతపై అనంతరం గ్రామంలో ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ వస్తుందని అన్నారు. గ్రామాలలో కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శిరీష రాణి, గివ్ ద సేకలకు చెందిన అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం జయప్రదం చేయండి

### -ఘనంగా రాష్ట్ర హెూం మంత్రి అనిత జన్మదిన వేడుకల ఏర్పాట్లు.!



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఈనెల 24వ తేదీన జన్మదిన సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అనేకమైన సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని అదే రోజు నిర్వహిస్తున్నట్లు నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని, ఈ వైద్య శిబిరంలో రక్తదానం చేయాలనుకున్న వారు ఎవరైనా ఉంటే ఆ శిబిరానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాణాలకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## ప్రాణం చాలా విలువైనది.. దాన్ని కాపాడుకుందాం :ఎస్సై విభీషణ రావు



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

ప్రాణం చాలా విలువైనదని, ఆ ప్రాణాన్ని కాపాడు కునేందుకు సమాజంలో కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, వేగవంతమైన ప్రయాణం ప్రమాద కరమని, సెల్ఫోన్తో వాహనం నడప రాదని, ఈ విధంగా జాతీయ రహదారిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ లడ్డు రామకృష్ణ ఆధ్వర్యంలో రహదారి ప్రయాణికులకు అవగాహన కల్పించేం దుకు ప్రత్యేక హెూర్డింగ్లను ఎస్ఐ విభీషణరావు సారధ్యంలో ఏర్పాటు చేశారు. ఈ ఓర్డింగులు ప్రధాన మైన రహదారి జంక్షన్ల వద్ద నిలిపారు. వాహన దారులు రోడ్డు భద్రత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలని కోరారు. ఆయనతో పాటు హెూంగార్డులు శివ, నాగేశ్వరావులు ఉన్నారు.

## నీలకంఠ నగర్ మైదానంలో లభ్యమైన మృతి చెందిన శిశువు



పాడేరు,మార్చి22,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం నీలకంఠ నగర్ సమీప మైదానంలో శనివారం తెల్లవారు జామున ఒక శిశువు మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కవర్ లో తీసుకు వచ్చి పడేసి వెళ్ళిపోయారు. దీంతో శిశువు మృతదేహంతో కలకలం రేగింది. మైదానంలో కవర్ పడి ఉన్న శిశువు మృతదేహాన్ని కుక్క లాక్కొని వెళుతుండగా స్థానికులు గమనించి కుక్కను బెదిరించగా ఆ శిశువు కాళ్ళు పీకొన్ని వెళ్లిందని స్థానికులు పేర్కొన్నారు. అయితే అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందగా లేదా బ్రతికి ఉండగానే కవర్ లో పెట్టి ఆకాశాయి తల్లి విడిచి వెళ్ళిందో ఆ దేవుడికే తెలియాలంటూ స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మూఢనమ్మకాలను నమ్మొద్దు : జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్

అరకు రూరల్, మార్చి 22, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోతేరు పంచాయతీ పరిధిగల డుంబ్రిగూడ గ్రామం మరియు చుట్టుపక్క గ్రామాలను శనివారం జిల్లా ఎస్పీ అమిత్ బర్జర్ సందర్శించి లిమూఢ నమ్మకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ అమిత్ బర్గర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, చెడుపు, చిల్లంగి వంటి మూఢ నమ్మకాలు నమ్మవద్దన్నారు. ఎవరికైనా అనారోగ్యం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని, ఎవరితోనైనా ఇబ్బందికరమైన సమస్యలు ఉంటే మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని అవగాహన కల్పించారు. కాగా ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటామని చెడిపి చిల్లంగి వంటి మూఢ నమ్మకాలు ఇప్పటినుండి నమ్మ మని, ఏ అనారోగ్యం వచ్చిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటామని, అలాగే ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత పాటిస్తామని, ఎవరితోనైనా ఏ ఇబ్బంది కలిగిన పోలీసులను సంప్రదిస్తామని ఈ సందర్భంగా ప్రజలు తో ఎస్పి ప్రతిజ్ఞలిచేయించారు. జిల్లాఎస్పీ అమిత్ బర్గర్ అలాగే గ్రామాల చుట్టూ ప్రదేశాలను సందర్శించి ఇంటి చుట్టూ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మీ పిల్లలకు మంచి చదువులు చదివించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాడేరు డిఎస్పీ సహబాజ్ అహ్మద్, అరకు సీఐ ఎల్ హిమగిరి స్థానిక ఎస్సై జి గోపాల్ రావు మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భూములు ఇచ్చే ప్రసక్తే లేదు: రైతులు.!



నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్య పేట గ్రామంలో భూసేకరణలో భాగంగా శనివారం నిర్వహించిన గ్రామ సభలో గ్రామ రైతులు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ఈ భూమి ఇస్తే మేము ఎక్కడికి వెళ్లి పోతామని ఈ భూముల మీద ఆధారపడి బ్రతుకుతున్నామంటూ ఆవేదన. సర్వేకొచ్చిన రెవెన్యూ సిబ్బందిని రైతులకు తెలియకుండా భూములు ఎందుకు సర్వే చేస్తున్నారంటూ గతంలోనే నిలదీశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ గ్రామ సభకు వచ్చిన ల్యాండ్ డిప్యూటీ కలెక్టర్ అనిత రైతులతో మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ రైతుల ఏమాత్రం అంగీకరించేందుకు సిద్ధపడలేదు ఎందుకోసం సర్వే చేస్తున్నారని తెలియజేసి సర్వే చేస్తే తప్ప ప్రస్తుతం సర్వే చేయడం వీలు లేదంటూ రైతులు తెలియజేశారు. రైతుల అభిప్రాయాలను జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ కలెక్టర్ అనిత తెలిపారు. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి సర్వేకి సంబంధించిన పలు విషయాలను రైతులకు తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి కురం దాసు నూకరాజు, సర్పంచ్ కురుం దాసు సింహాచలం, మాజీ సర్పంచ్ కృష్ణారావు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అప్పలరాజు, నానాజీ, ఈగల వెంకటేశ్వరరావు, దేవర సత్తిబాబు, మామిడి కృష్ణ, కురం దాసు బాబ్జి, చందక నానాజీ, చందక శివ, నానాజీ ,పంపన బోయిన తులసిరావు తదితరులు తెలియజేశారు.

## నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్న సిఐ సునీల్ కుమార్

రోలుగుంట, మార్చి 22, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సర్కిల్లో 12 గ్రామాలను పూర్తిగా నాటు సారా నిర్మూలించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. దీనిలో భాగంగా నర్సీపట్నం సర్కిల్లో 12 గ్రామాలను గుర్తించి ఏ మరియు బి కేటగిరీలుగా విభజించి నర్సీపట్నం సిఐ సునీల్ కుమార్కు ఉత్తర్వులు చేయడం జరిగింది. అయితే ఏ కేటగిరీకి చెందిన గ్రామాలు నర్సీపట్నం,పెదబద్దేపల్లి, పెదపేట,గుర్రాలపాలెం, కొంతలం,అలాగే బి కేటగిరికి చెందిన గ్రామాలు వేములపూడి,మెట్టపాలెం, అప్పన్న దొరపాలెం, గిడుతురు, పైడిపాలెం, మొదలగు గ్రామాలలో విచ్చలవిడిగా యదేచ్ఛగా సారా విక్రయాలు జరుగుతున్నాయని, ఎక్కడపడితే అక్కడ నాటుసారా స్థావరాలు ఎక్కువగా ఉన్నాయని, ఎక్కువ మోతాదులో సారా వంటకాలు జరుగుతున్నాయని, గ్రహించిన అధికార బృందం ఆయా గ్రామాలలో పూర్తిగా నాటు సారాను అంతముందించాలని ఉద్దేశంతో సిఐ సునీల్ కుమార్ కు పూర్తి బాధ్యతలు అప్పగించిడం జరిగింది. దీనితో రంగంలోకి దిగిన సీఐ సునీల్ కుమార్ ముందుగా 12 గ్రామాలలోకి వెళ్లి గ్రామ సభలు నిర్వహించి కొంతమంది సభ్యులను కమిటీలుగా ఏర్పరిచి ఆయా కమిటీలు మరియు స్థానిక సర్పంచ్ ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో కలజాత్య బృందంతో కలిసి వేషధారణలతో సహాయంతో ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో ప్రస్తుత ప్రభుత్వం జారీ చేసిన కొత్త సెక్షన్లు మరియు పీడి యాక్ట్ లు వచ్చాయి కాబట్టి మీరందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ దీనిని గ్రహించి ఇకనుంచి మాదక ద్రవ్యాలు కానీ గంజాయి కానీ నాటు సారా వైపు ఎవరైనా ముగ్గు చూపినట్లయితే కఠినమైన చర్యలు తప్పవని మరి ముఖ్యంగా యువతీ యువకులు జీవితాల పాడు చేసుకోవద్దని దానివలన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ప్రజలందరికీ వివరించాము. అలాగే దీనిపై ప్రతి గ్రామంలోనూ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని సీఐ సునీల్ కుమార్ వెల్లడించారు. నాతో పాటు ఎస్ఐ మరియు తోటి సిబ్బంది పాల్గొన్నామన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో గల పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

కసింకోట మార్చి 22, ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సిడిపిఓ ప్రభావతి చెప్పారు. ఈ మేరకు మూడు రోజుల నుండి మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలు, పోస్ట్ కి ఆహారం అందించాలన్నారు. పిల్లల్లో ఏమైనా లోపాలు ఉన్నచో గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ టి శశికళ సూపర్వైజర్లు ఎం ఝాన్సీ రాణి, సిహెచ్. ఓసీ ప్రియ, జి టి లక్ష్మి, జి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మాజీ మంత్రి దాడిశెట్టి రాజాలను కలిసిన వీసం రామకృష్ణ

నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి దాడిశెట్టి రాజాలను మర్యాదపూర్వకంగా శనివారం మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ కలిశారు. పార్టీకి సంబంధించిన పలు విషయాలు ఆయనతో మాట్లాడారు.

## చైల్డ్ లేబర్ డ్రైవ్.. వస్త్ర, వ్యాపార దుకాణాల్లో సహాయ కార్మిక అధికారి బృందం తనిఖీలు

ఎలమంచిలి, మార్చి 22, ప్రభాతవార్త:



పట్టణంలో చైల్డ్ లేబర్ డ్రైవ్ నిర్వహించారు. సహాయ కార్మిక అధికారి ఎస్ వెంకటేశ్వరరావు స్థానిక పోలీసులు, జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధి కేవీ చిన్నారావు, లోవరాజుతో కలిసి పలు వ్యాపార సంస్థలో తనిఖీలు నిర్వహించారు. వస్త్ర వ్యాపారులతోపాటు, కిరాణా తదితర దుకాణాల్లో బాల కార్మికులు పని చేస్తున్నారేమోనని అరా తీశారు. భారముతో వ్యక్తి చాకిరీ చేయించడం నేరమని సహాయ కార్మిక అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముకుందపురంలో ప్రపంచ జల దినోత్సవం



వి.మాడుగుల, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని ముకుందపురం గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవ నిర్వహించారు. శనివారం వడ్డాది గ్రామానికి చెందిన అతిథిదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ముకుందపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అతిథి దేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కార్యదర్శి ఆరిపాక కామేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడ లేదని ఆయన అన్నారు. త్రాగునీరు వ్యవసాయం పరిశ్రమలు స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు నీరు అవసరం అన్నారు. మంచినీటి సరఫరా పారిశుద్ధ్యం సక్రమంగా ఉంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా మూడు లక్షల అరవై వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలంటే ఒక వ్యక్తిగా సమూహంగా దేశంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మనమేం చేయాలని ఆలోచించి ఆచరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముందస్తు చర్యగా వడదెబ్బ మాత్రలు పంపిణీ చేశారు. అలాగే స్వచ్ఛంద సంస్థ ద్వారా నీటి ప్రాముఖ్యత పుస్తకాలు సరఫరా, నీటి ప్రాధాన్యత వివరాలు నదులు సంరక్షణ భూగర్భ జలాల ఉపయోగం నీటి యొక్క లాభాలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె సత్తిబాబు, సిహెచ్ మీనాక్షి మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇన్నోవా వాహనం బోల్తా

### బయటపడిన గంజాయి పరారైన నిందితులు



డుంబ్రిగుడ రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:

మైదాన ప్రాంతానికి గుట్టుచప్పుడు కాకుండా గంజాయితో వెళ్తున్న ఇన్నోవా వాహనం అరుకు సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకుని అరకు-పాడేరు ప్రధాన రహదారిలో బోల్తా పడింది. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం స్థానికుల సమాచారంతో సంఘటన స్థలంలో పోలీసులు చేరుకున్నారు. పొక్లెయిన్ తో వాహన అద్దాలను పగలగొట్టారు. వాహహనంలో గంజాయి బయట పడింది. ఇన్నోవాలో ప్రయాణిస్తున్న నిందితులు సంఘటన స్థలం నుంచి పరారయ్యారు. వాహనాన్ని పోలీసు స్టేషన్కు తరలించి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి 280 కేజీలు ఉంటుందని స్థానిక స్టేషన్ రైటర్ ధర్మేంద్ర తెలిపారు.



## సూరంపాలెంలో పారంఫండ్ ప్రారంభం

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా శనివారం సూరంపాలెం గ్రామంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన ఈకా పెంటయ్య పొలంలో నిర్మించిన పారం ఫండ్ ను ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతిలు ప్రారంభించారు. ఉపాధిహామీ వేతనదారులకు 334 పనిదినాల కల్పనతో అన్ని కలిపి రూ. 1.50 లక్షలు వ్యయంతో నిర్మించిన ఈ పారం ఫండ్ లో 4 లక్షలు లీటర్ల నీరు నిల్వ ఉంటుందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, ఏ. పి. ఓ రెడ్డిబాబు అన్నారు. భూగర్భ జలాలు పరిరక్షణకు పారం ఫండ్స్ దోహదపడతాయని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. లాగరాయి గ్రామంలో కానెం చిన్నయ్య పొలం లో నిర్మించిన పారం ఫండ్ ను కూడా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ పి. ఓ రెడ్డిబాబు, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన నాయకులు కొచ్చా లోకేష్, కనిగిరి వీరబాబు, బొడ్డు వెంకటరమణ, జీరెడ్డి వెంకట రమణ, గంటిమళ్ళ శ్రీను, టి.ఏలు రామలక్ష్మి, వీరవరలక్ష్మి, ఫిల్డ్ అసిస్టెంట్ లు సోముల వెంకటేష్, వంతు శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు.

## బూరగాం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ జల దినోత్సవం



కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త

పల్లానికి పారేదే కదా అని చులకనగా చూడొద్దు. ఎండకు ఆవిరైపోయేదే కదా అని నిర్లక్ష్యం వద్దు మేఘాల నుంచి రాలి పడేదే కదా అని తీసి పారే యొద్దు. ప్రకృతి పచ్చదనంగా మారాలన్నా గొంతు తడవాలన్నా, ప్రాణం నిలవాలన్నా నీరే ఆధారమని గుర్తించాలని చిన్నారి విద్యార్థులు తమదైన శైలిలో భూమి, నీరు, మొక్క పాత్రలుగా అభినయం చేసి తోటి విద్యార్థులను అబ్బురపరిచారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా బూరగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు నీరు ఉపయోగం నాటిక ద్వారా నీటి యొక్క గొప్పతనాన్ని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సకల ప్రాణులకు జీవనాధారం నీరే అని జలమే లేకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకమని నీటిని దుర్వినియోగం చేయొద్దు. ప్రతి నీటి బొట్టు రక్తపు బొట్టుతో సమానమని విద్యార్థులు పలికారు. భావితరాలకు కనీసం బావినీరు అందుబాటులో ఉండాలని నాటిక ద్వారా బలపరిచారు. ఈ సందర్భంగా నీటిని కాపాడుదాం, జలమే జనం, జలమే ధనం, జలమే బలం అని ప్లేకార్డులు చూపిస్తూ నినాదాలు చేశారు. ప్రతి నీటి బొట్టు ప్రగతికి మెట్టు. మనిషిలో సరిపడా రక్తము ఉండాలి. భూమిలో సరిపడా నీరు ఉండాలని ఉపాధ్యాయులు విద్యార్థులతో హితవు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు కుశరాజు, లక్ష్మీ, నిరంజన్ ఖడంగా, శివరాం, ధర్మారావు, జగన్, కాంతారావులు రోజారాణి, హరికృష్ణ పాల్గొన్నారు.

## ద్రవజీవామృతం తయారీ, ఉపయోగంపై అవగాహన

కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త



కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల బల్యాపుట్టుగ గ్రామంలో శనివారం రైతులు సమక్షంలో సామూహికంగా ద్రవజీవామృతం తయారీ విధానం మరియు దాని వల్ల ఉపయోగాలను రైతులకు ఏఓ ధనుంజయ, మండల యాంకర్ టి.శివానందం, వీఏఏ వనజాక్షి ఆధ్వర్యంలో ఐసీఆర్‌పి బి.పుష్పలత రైతులకు అవగాహన కల్పించారు. ద్రవ జీవామృతం తయారీకి కావల్సిన పదార్థాలు: 200 లీటర్ల నీరు, రెండు కేజీల బెల్లం, రెండు కేజీల పప్పుల పిండి, 10 లీటర్ల దేశీ ఆవు మూత్రం, 10 కేజీల దేశి ఆవు పేడ, పిడికెడు పుట్టమట్టిని తీసుకోవాలి. తయారీ విధానం: ముందుగా వేర్వేరు పాత్రలు తీసుకుని ఒక పాత్రలో 10 లీటర్ల ఆవు మూత్రం రెండు కేజీల పప్పుల పిండి బాగా కలిపి మరో దాంట్లో బెల్లం కూడా శుభ్రంగా కరగపెట్టి వేరే పాత్రలో పేడను కూడా నీటిలో శుభ్రంగాకరగబెట్టి పుట్టమట్టిని కూడా మూత్రంలో కరిగించి పదార్థాలు 200 లీటర్ల డ్రమ్ము నీటిలో కలపవలెను. కలిపిన తర్వాత ఒక కర్ర సహాయంతో సవ్య దిశలో ఉదయం సాయంత్రం ఐదు నిమిషాలు పాటు కలపవలెను. ఇలా కలుపుతూ నాలుగు రోజులు తర్వాత ద్రవజీవామృతం తయారవుతుంది. ఇలా తయారైన ద్రవజీవామృతం 15 రోజుల్లోపు వాడుకోవలెను. 15 రోజుల తర్వాత నిల్వ ఉండదు.

**వాడే విధానం:** పారే నీటిలో విడిచి పెట్టవలెను లేదా మొక్కకు వేసి వెంటనే నీరు పోయవలెను. ఈ విధంగా వేయడం వలన భూమిలో నిద్రావస్థలో ఉన్న సూక్ష్మజీవులు మేల్కొని మొక్కకు కావల్సిన పోషకాలు భూమి లోపల నుంచి మొక్కకి అందజేస్తాయని రైతులకు తెలియజేయడం జరిగింది. దీనికి ఎంఎంఎస్ కోశాధికారి లక్ష్మీ, లీడ్ ఫార్మర్స్ రైతులు, ఐసిఆర్‌పి రోహిణి హాజరయ్యారు.

## యువ గేమర్లకు అరుదైన అవకాశం

టెక్కలి, మార్చి 22 ప్రభాతవార్త

యువ గేమర్లకు ఇది గోల్డన్ ఛాన్స్ అని చెప్పవచ్చు. హైపర్‌ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్‌పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతల లో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్ ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. తన సీజీఓకి రూ.10లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు.

## బెంతు ఒరియాలకు న్యాయం చేయాలి

కవిటి, మార్చి 22 ప్రభాతవార్త



ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి బెంతు ఒరియాలకు న్యాయం చేయాలని ఎఎంసి మాజీ వైస్ చైర్మన్, బల్లిపుట్టుగ సర్పంచ్ ప్రతినిధి రజనీకుమార్ దొళాయి కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని కవిటి బస్టాండ్ ఆవరణలో బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 451వ రోజుకు చేరుకున్నాయి. అందులో భాగంగా శనివారం దీక్షలో బల్లిపుట్టుగ గ్రామస్తులు పాల్గొన్నారు. రజనీకుమార్ దొళాయి మాట్లాడుతూ కుల ధృవీకరణపత్రాలు లేకపోవడంతో ముఖ్యంగా యువత బంగారం లాంటి భవిష్యత్తు కోల్పోతుందని, చాలా మంది విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు స్థానం కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ప్రభుత్వం ఇచ్చే కాలనీలో ఇల్లు కట్టుకోవాలన్నా రుణం లభించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## శివరాంపురంలో తొలగిన తాగునీటి సమస్య

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త




మండల కేంద్రం సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామంలో ఎట్టకేలకు తాగునీటి సమస్య తొలగింది. ఈ గ్రామంలో రక్షిత మంచినీటి పథకం కింద తాగునీరు సరఫరా జరుగుతుండేది. అయితే పైపులైన్‌లు పాడవ్వడంతో గత కొద్ది రోజులుగా నీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం గ్రామస్తులు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు దృష్టిలో పెట్టగా సంబంధిత అధికారులు దృష్టికి సర్పంచ్ తీసుకు వెళ్లి నూతనంగా పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు తెర దించారు. ఈ కార్యక్రమంను పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మహేష్‌లు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

## పంచాయతీలకు అధికారాలు ఇవ్వని సమావేశాలు ఎందుకు?

### సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

కోటబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు బహిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి స్థానిక సంస్థలైన పంచాయతీ అభివృద్ధి పనులకు అంచనాలు తయారు చేయకుండా, అభివృద్ధికి సహకరించని మండల పంచాయతీరాజ్ అధికారులు, ఇతర అధికారుల తీరుకు నిరసనగా, ఎంపీటీసీల గౌరవ వేతనం చెల్లించని కారణంగా సర్వసభ్య సమావేశాన్ని బహిష్క రిస్తూ ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మాన కాపీని స్థానిక ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్ర కుమార్‌కు మండల విప్ బొడ్డు అప్పన్న, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలో బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామకృష్ణ తదితరులు అందజే శారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కూటమి ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని దుయ్యబట్టారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని దీనికి సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నిస్తూ బయటకు వెళ్లిపోయారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కంచిలి మండలం ఎస్ఆర్‌సిపురం గ్రామ పంచాయతీ ఎస్ఎస్‌సి పురం కాలనీలో 2,80,000 రూపాయల సీసీ రోడ్డు నిర్మాణం మాదిన రామారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కురయ్య, హరిబాబు, వెంకటరావు, సోమేష్, కోదండరాం, భాస్కరావు, బోగేష్, మేఘనాథ్, చిరంజీవులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవనలో శనివారం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల పరిధిలో 497 గ్రామాలకు కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రూ.97 కోట్ల నిదులు ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. వాటి పనులు నిమిత్తం గుత్తేదారులను టెండర్లకు పిలవాలని, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా నియోజకవర్గంలో ప్రధాన రక్షిత మంచినీటి పథకం ఎన్ని వాటర్ సరఫరా చేసే ట్యాంకులు ఉన్నాయని వాటి పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని మంత్రి కోరగా 153 ట్యాంకులు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంటే తక్షణమే చేయాలని సూచించగా ప్రస్తుతం బాగానే ఉన్నాయని అధికారులు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ పేరున పనులు చేపట్టారని ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటని మంత్రి అధికారులను అడుగగా బాగున్నాయని వివరించారు. అదే విధంగా గ్రామాల్లో అవసరమున్న చోట తాగునీరు బోర్లు వేయాలని సూచించారు. తాగునీరు సమస్యలు లేని గ్రామాలుగా ఉండాలనేదే తమ లక్ష్యమని అన్నారు. నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి అక్కడ ఉన్న సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు బాషా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినులు స్వీకరించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## స్కూటీలో తరలిస్తున్న నాటుసారా ప్యాకెట్లు సీజ్

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



ఒరిస్సాకు చెందిన 25 నాటుసారా ప్యాకెట్లును స్కూటీలో తరలిస్తుండగా ఆర్.శంభుశంకర్‌రెడ్డిని అరెస్ట్ చేసినట్లు సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై రమణారావు, సిబ్బంది సూర్యారావు, సింహాచలంలు సారా ప్యాకెట్లును, స్కూటీ సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకున్న నేహారెడ్డి

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



మండలం కేదారిపురం గ్రామానికి చెందిన దువ్వు నేహారెడ్డి బీటెక్ ఫలితాల్లో యూనివర్శిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. బిలాస్పూర్‌లో గురుఘాసిదాస్ విశ్వవిద్యాలయంలో బీటెక్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఈమె గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన యూనివర్శిటీ స్నాతకోత్సవంలో భార ఉప రాష్ట్రపతి జగదీప్ దనకర్, చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణుదేవ సాయ్, గవర్నర్ రామక్ డేకా, ఉపముఖ్యమంత్రి అరుణ్‌సాయ్, వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ టి.జీ.సీతారామ్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఉపాధి రీత్యాతల్లిదండ్రులు దువ్వు ఢిల్లేశ్వరరావు, తల్లి మోనికారెడ్డిలు భిలాయిలో ఉంటున్నారు. ప్రస్తుతం నెహారెడ్డి ఖరగ్‌పూర్ ఐఐటీలో ఎంటెక్ చదువుతోంది.

## ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై శిక్షణ



సీతంపేట, మార్చి 22 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో పని చేస్తున్న క్లాప్ మిత్రలకు గ్రీన్ గార్డులకు, పంచాయతీ కార్యదర్శులకు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాలకొండ డివిజన్ పంచాయతీ అధికారి రాంప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం సీతంపేట గ్రామ పంచాయతీ ఎస్.డబ్ల్యు.పి.సి వద్ద నిర్వహించే రెండు రోజులు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి చెత్తను ఏ విధంగా గ్రీన్ అంబాసిడర్స్ సేకరించాలి, సేకరించిన చెత్తను ఏ విధంగా వేరు చేయాలి, వేరు చేసి వాటిని వర్మీ కంపోస్ట్ తయారు చేయాలనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.గీతాంజలి, ఈఓపిఆర్‌డి కె.సత్యం, డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్ కన్నబాబు, సర్పంచ్ కళావతి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ గుళిరాగి పంటలో పంటకోత ప్రయోగం


కొత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త



కొత్తూరు మండలం సోమరాజపురం గ్రామంలో ఎపిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు వాన రమణయ్య వ్యవసాయ క్షేత్రంలోని గుళిరాగి పంటలో పంట కోత ప్రయోగం జరిపినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ తెలిపారు. ఈ ఏడాది రబీ సాగులో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి మరియు కెమికల్ వ్యవసాయానికి మధ్య ఎంత దిగుబడి వచ్చిందో తెలుసుకోవడానికి ఈ పంట కోత ప్రయోగం ఒక మంచి సాధనమన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు గోవిందరావు, చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు శ్రీనివాసరావులతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## ముగిసిన అంగన్వాడీ శిక్షణా కార్యక్రమాలు

ఆముదాలవలస, మార్చి 22 ప్రభాతవార్త



ఆముదాలవలస ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. శిక్షణలో వివరించిన అంశాలను తప్పకుండా పాటించాలని పీడ అనురాధ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం ఇలాంటి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పోషణ భి పడాయి భిలో భాగంగా మూడు రోజుల శిక్షణ నిర్వహించినట్లు తెలియజేశారు. పిల్లల్లో సమగ్రాభివృద్ధి, 1000 రోజుల సంరక్షణ, ఆదర్శిలా, నవచేతన వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ శిక్షణలో వివరించిన అంశాలను అంగన్వాడీ కేంద్రాల్లో పాటించి కేంద్రాల పురోగతిని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కేంద్రాలను సమయపాలన పాటిస్తూ, పౌష్టికాహారాన్ని విధిగా అందజేయాలన్నారు. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలా సంపూర్ణ ఆహారం అందించాలని దానిపై ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయోజనులకు ఉల్లాస్ పరీక్షలు

వీరఘట్టం, మార్చి 22 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా వయోజనులకు ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ బి.వెంకట రమణ తెలిపారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గ్రామ వయోజనలు ఆ గ్రామంలోనే పరీక్ష రాసుకోవడానికి పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ఇన్విజిలేటర్లుగా అంగన్వాడీ సిబ్బంది వ్యవహరిస్తారని అన్నారు. అలాగే స్వచ్ఛంద వాలంటీర్‌లు మరియు విఓఏలు వయోజనులను పరీక్ష కేంద్రాలకు మొబలైజేషన్ చేస్తారని అన్నారు. ఈ పరీక్షను ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ విషయంపై ప్రచారం ఎక్కువగా జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కె.రాము, మండల సమాఖ్య సిబ్బంది, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త



## మంత్రి చొరవతో స్వదేశానికి మత్స్యకారుడి మృతదేహం

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ ఎం.మరువాడ గ్రామానికి చెందిన కొవిరి రామారావు (47) మృతదేహం స్వగ్రామానికి శనివారం చేరుకుంది. ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లిన రామారావు ఫిబ్రవరి 23న మృతి చెందిన విషయం తెల్సిందే. సౌదీ అరేబియా వెళ్లి తీవ్రమైన కడుపునొప్పి తో బాధ పడుతూ మృతి చెందారు. అతని మృతదేహం స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పార్లమెంటేరియన్ సెక్రటరీ నౌపడ సత్యనారాయణ చొరవతో స్వదేశానికి తెప్పించేందుకు కృషి చేశారు. మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశాలతో విశాఖ విమానాశ్రయం నుంచి ప్రత్యేకమైన అంబులెన్స్ ద్వారా స్వగ్రామానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు ద్వారా తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

## రైతులకు వరద ముంపు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

### పోర్ట్ అధికారులు, రైతులతో మాట్లాడిన ఆర్డీఓ కృష్ణమూర్తి

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



వచ్చే ఖరీఫ్‌లో రైతులకు ఎటువంటి వరద ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోర్ట్ అధికారులకు టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి సూచించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు పోర్టు అప్రోచ్ రోడ్డు కోసం నిర్మించిన తాత్కాలిక వంతెనను ఆర్డీఓ శనివారం పరిశీలించారు. వర్షాకాలంలో క్రీక్ నుంచి నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని తాత్కాలిక వంతెన విస్తీర్ణంను మరింత పెంచాలని రైతులు కోరారు. దీనికి పోర్టు అధికారులు కూడా ఆర్డీఓ సమక్షంలో అంగీకరించారు. అనంతరం మూలపేట పోర్టు పరిధిలోని రీక్లమేషన్ జోన్‌లోని భూసమస్యలు, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అంతకుముందు మూలపేట ఆర్అండ్ఆర్ కాలనీలోని రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ఇల్లు నిర్మాణం పూర్తయ్యేంత వరకు తాత్కాలిక కమ్యూనిటీ మరుగుదొడ్లును ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మూలపేట పోర్ట్ జీఎం శంకర్, డిప్యూటీ తహశీల్దార్ హరిబాబు, రైతులు కోత మధుసూదనరావు, నక్క భీమారావు, పల్లి జోగారావు, అనంత హన్నురావు తదితరులున్నారు.

## ఆముదాలవలస ప్రజాదర్బార్‌లో మార్పులు

ఆముదాలవలస, మార్చి 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రతి శనివారం ఆముదాలవలస నియోజకవర్గ కేంద్రంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు ప్రకారం ఆముదాలవలస పట్టణంలో ప్రతి బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుంచి శనివారం వినతులు స్వీకరణ ఉండదని బుధవారం నాడు ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ మార్పును నియోజకవర్గం ప్రజలు గమనించాలని సూచించారు.

రైతులకు వరద ముంపు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

పోర్ట్ అధికారులు, రైతులతో మాట్లాడిన ఆర్డీఓ కృష్ణమూర్తి

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త

వచ్చే ఖరీఫ్‌లో రైతులకు ఎటువంటి వరద ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోర్ట్ అధికారులకు టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి సూచించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు పోర్టు అప్రోచ్ రోడ్డు కోసం నిర్మించిన తాత్కాలిక వంతెనను ఆర్డీఓ శనివారం పరిశీలించారు. వర్షాకాలంలో క్రీక్ నుంచి నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని తాత్కాలిక వంతెన విస్తీర్ణంను మరింత పెంచాలని రైతులు కోరారు. దీనికి పోర్టు అధికారులు కూడా ఆర్డీఓ సమక్షంలో అంగీకరించారు. అనంతరం మూలపేట పోర్టు పరిధిలోని రీక్లమేషన్ జోన్‌లోని భూసమస్యలు, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అంతకుముందు మూలపేట ఆర్అండ్ఆర్ కాలనీలోని రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ఇల్లు నిర్మాణం పూర్తయ్యేంత వరకు తాత్కాలిక కమ్యూనిటీ మరుగుదొడ్లును ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మూలపేట పోర్ట్ జీఎం శంకర్, డిప్యూటీ తహశీల్దార్ హరిబాబు, రైతులు కోత మధుసూదనరావు, నక్క భీమారావు, పల్లి జోగారావు, అనంత హన్నురావు తదితరులున్నారు.

ఆముదాలవలస ప్రజాదర్బార్‌లో మార్పులు

ఆముదాలవలస, మార్చి 22 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రతి శనివారం ఆముదాలవలస నియోజకవర్గ కేంద్రంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు ప్రకారం ఆముదాలవలస పట్టణంలో ప్రతి బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుంచి శనివారం వినతులు స్వీకరణ ఉండదని బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ మార్పును నియోజకవర్గం ప్రజలు గమనించాలని సూచించారు.


## గణనీయమైన అమ్మకాలు

ఎచ్చెర్ల, మార్చి 22 ప్రభాతవార్త

భారతదేశంలో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ ఐసిఓఎస్ఐక్యూ వైట్ ఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి) ఆర్థిక సంవత్సరంలో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా తన ప్రధాన బ్రాండ్ ఎఫ్‌వై 24 25లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్‌లో ఒకటిగా తన స్థానాన్ని బలపర్చుకుందని అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ చీఫ్ ఇన్నోవేషన్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్ బిక్రంబసు అన్నారు.

## వడదెబ్బపై అవగాహన

రేగిడి, మార్చి 22 ప్రభాతవార్త



మండలం కాగితాపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను స్థానిక ఎంపీడీఓ శ్యామల కుమారి పరిశీలించి వారికి వడదెబ్బపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్‌ప్యాకెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి రాధాకృష్ణ వడదెబ్బ లక్షణాలు గూర్చి ప్రథమ చికిత్స గూర్చి అవగాహన కల్పించారు. వడదెబ్బకు ఎక్కువగా 60 సంవత్సరాలు పైబడిన వారు, గర్భిణీ మరియు బాలింతలు, పసిపిల్లలు, అనారోగ్యంతో బాధ పడిన వారు, రక్తపోటు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు గూర్చి వివరిస్తూ ముఖ్యంగా చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, పెదవులు ఎండిపోవడం, తలనొప్పి, తీవ్రమైన జ్వరం, శరీరం నుంచి నీటిని కోల్పోవడం మొదలగు లక్షణాలు ఉన్నవారు వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం త్రాగి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వెళ్లాలని సూచించారు. పై లక్షణాలు ఉన్న వారిని నేఈడ గల ప్రదేశంలో ఉంచి చల్లని నీటితో తడిపిన గుడ్డతో తుడవాలని, వీలైనంత వరకు వేసవికాలంలో తెల్లని దుస్తులు ధరించాలని, నలుపు ముదురు రంగు దుస్తులు ధరించకూడదని, రోజుకు కనీసం 15 గ్లాసులు నీరు త్రాగాలని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు ప్రయాణాలు చేసినప్పుడు తప్పనిసరిగా టోపి మరియు మంచినీరు తీసుకుని వెళ్లడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నాగమ్మ, హైమా, ఎంఎల్‌హెచ్‌పి సౌజన్య, ఆశ కార్యకర్త రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME AND DATE OF BIRTH**

I, **CHAPALA DAMAYANTHI,** mother of Service No.JC776897P. Rank: SUB, (Name), **KUMARA SWAMY CHAPALA,** Unit:- 983 AD Regt (Comp), Wksp, R/ at D.No.3-1-8/2, Gara Street, Near Raythu Bazar, SRIKAKULAM Town & Post, SRIKAKULAM District, Andhra Pradesh, State PIN-532001. My name and date of birth is wrongly entered in my son army records as a **DAMAYANTHI** instead of **CHAPALA DAMAYANTHI** and Date of Birth **01.07.1954** instead of **15.6.1959.** Please rectify in my son army records my correct name **CHAPALA DAMAYANTHI,** Date of Birth is 15.06.1959 Vide Affidavit No: BA 419798 dated : 27.2.2025 all purposes.

